ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.30-07-2025 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 20వ విడత PM-Kisan పథకం ఆగస్టు 2న ప్రారంభం కానుంది.

2. రాష్ట్రానికి ఎరువుల సరఫరాకు సంబంధించి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు తప్పుడు ప్రచారం చేస్తున్నారని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు.

3. రాష్ట్రంలో ఫీల్డ్ అసిస్టెంట్లు అందరికి సమాన జీతాలు చెల్లించాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశించారు.

4. రాజకీయ స్వప్రయోజనాలలో భాగంగా ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించడానికి ప్రయత్నిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు.

------------------

**PM KISAN**

ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ PM-Kisan పథకం 20వ విడత నిధులు ఆగస్టు 2న విడుదల కానుంది. ఈ కార్యక్రమంపై వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన న్యూఢిల్లీలో ఈరోజు ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి

సంబంధించిన సన్నాహాలను సమీక్షించడానికి, గరిష్ట సంఖ్యలో రైతులకు ప్రయోజనం చేకూరేలా చూసేందుకు ఈ సమావేశం జరిగింది. కాగా ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరిగే ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా గ్రామ స్థాయిలలో రైతులను ఈ కార్యక్రమంతో అనుసంధానించాలని చౌహాన్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. కాగా ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్త ప్రచారంగా నిర్వహించాలని కూడా మంత్రి పిలుపునిచ్చారు.

**NSD**

----------------------

**PONNAM**

రాష్ట్రానికి ఎరువుల సరఫరాకు సంబంధించి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు తప్పుడు ప్రచారం చేస్తున్నారని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఎరువులు ఎలా సరఫరా చేయబడతాయో దానికి ఎవరు బాధ్యత వహిస్తారో అర్థం చేసుకోకుండా వ్యాఖ్యానిస్తున్నారని మంత్రి విమర్శించారు. ఎరువుల పంపిణీ పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందని, ప్రతి రాష్ట్ర అవసరాల ఆధారంగా కేంద్రం సరఫరాలను కేటాయిస్తుందని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం తగినంత పరిమాణంలో రాష్టానికి ఎరువులు అందించడంలో విఫలమవడమే వాటి కొరతకు కారణమని ప్రభాకర్ ఆరోపించారు. ఇప్పటివరకు తెలంగాణకు 12.02 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరిగిందన్న రామచంద్రరావు వాదనను ప్రభాకర్ తిరస్కరించారు. రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే చేరుకున్నాయని మంత్రి స్పష్టం చేశారు.

**PN**

----------------------

**SEETHAKKA**

రాష్ట్రంలో పంచాయతీ రాజ్ శాఖ ఫీల్డ్ అసిస్టెంట్లు అందరికి ఎటువంటి వివక్షత లేకుండా సమాన జీతాలు చెల్లించాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయయ సీతక్క ఆదేశించినట్లు ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్ ఇన్సూరెన్స్, ఆరోగ్య బీమా రెండింటినీ పొడిగిస్తామని హామీ ఇచ్చారు. గతంలో అనేక మంది ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించిన సర్క్యులర్ 4779ని మంత్రి రద్దు చేశారు. ఈ సర్క్యులర్ కింద తొలగించబడిన, కొందరిని తిరిగి నియమించడానికి గల అవకాశాలను కనుగొనాలని అధికారులను ఆదేశించారు.

**PN**

-----------------------

**NASA-ISRO's NISAR:**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ భూ పరిశీలన ఉపగ్రహం NASA, ISRO సింథటిక్ ఎపర్చర్ రాడార్ NISAR ను ఈ సాయంత్రం 5గంటల 40 నిమిషాలకు విజయవంతంగా ప్రయోగించింది. NISAR ఉపగ్రహం ఎటువంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా 24 గంటల పాటు భూగ్రహాన్ని మ్యాపింగ్ చేసే సామర్థ్యం కలిగి ఉంది.

**NSD**

--------------------

**ID PAD=RADE**

చారిత్రాత్మక గోల్కొండ కోటలో వచ్చే నేల 15న జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమరవీరుల సైనిక్ స్మారకం వద్ద నివాళులు అర్పిస్తారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ రోజు జరిగిన సమన్వయ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ... ఈ కార్యక్రమం కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అవసరమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు కూడా సూచించారు. గోల్కొండ కోటలో అధికారిక

వేడుకల్లో భాగంగా జరగనున్న గొప్ప వారసత్వం దేశభక్తిని ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలను సాంస్కృతిక శాఖ నిర్వహిస్తుంది.

**PN**

--------------------

**LS-EM STATIONS**

దేశంలో ప్రస్తుతం 585 ఆకాశవాణి FM స్టేషన్లు, 388 ప్రైవేట్ FM రేడియో స్టేషన్లు పనిచేస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈరోజు లోకసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం చెబుతూ కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ ఈ విషంయ తెలిపారు. గత సంవత్సరం ఆగస్టులో, జమ్మూ కాశ్మీర్‌లోని మూడు ఛానెల్లతో సహ 234 కొత్త నగరాల్లో 730 ప్రైవేట్ FM ఛానెళ్ల ఇ-వేలాన్ని ప్రభుత్వం ఆమోదించిందని కూడా మంత్రి వివిరాంచారు.

**NSD**

--------------------

**SHEEP – ED**

హైదరాబాద్ లో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ఈరోజు  పలు చోట్ల సోదాలు నిర్వహించింది. గత BRS పాలనలో జరిగిన కోట్లాది రూపాయల గొర్రెల పెంపకం పంపిణీ "కుంభకోణం"పై మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా నగరంలో కొన్ని ప్రదేశాలను గుర్తించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. BRS మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ OSD జి కళ్యాణ్ తో పాటు ఈ కుంభకోణంలో లబ్ధిదారులు, మధ్యవర్తులకు సంబంధించిన ఎనిమిది చోట్ల మనీలాండరింగ్ నిరోధక చట్టం (PMLA) కింద సోదాలు చేస్తున్నట్లు అదికారులు తెలిపారు.

**DESK**

--------------------

**HARISH RAO**

రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలను పీడిస్తున్న తీవ్రమైన సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు మూసుకుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు టి హరీష్ రావు విమర్శించారు. తరగతి గదుల్లో ఉండాల్సిన పిల్లలు ఆహారం, నీరు, ఆత్మ గౌరవం కోసం రోడ్లపై నిరసనలకు దిగడం సిగ్గుచేటు అని ఆయన విమర్శించారు జోగులాంబ గద్వాల్ జిల్లాలోని అలంపూర్‌లోని గురుకుల పాఠశాల విద్యార్థులు చేపట్టిన పాదయాత్ర గురించి చెప్తూ ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలలో లబ్ధి కోసం రాజకీయాలు చేస్తూ భవిష్యత్ తరాలకు కీలకమైన విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.

**MIDDAY**

---------------------

**మానవ అక్రమ రవాణ**

కరీంనగర్ జిల్లాలో మానవ అక్రమ రవాణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బాలల పరిరక్షణ కమిటీ అధికారుల అధ్వర్యంలో చింతకుంట ప్రభుత్వ ఉన్నత పాటశాలలో విద్యార్థులకు చిన్నారుల అక్రమ రవాణ, బాల్య వివాహాలు, దురలవాట్లు, గుడ్ టచ్,బాడ్ టచ్ లతో పాటు చట్టపరమైన విషయాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి పర్వీన్ మాట్లాడుతూ..

**---------- బైట్ పర్వీస్ ---------**

**పీటీసీ - కరీంనగర్**

----------------------

**జోగులాంబా గద్వాల జిల్లా**

జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తా వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పాదయాత్ర నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే విజయుడు పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు గురుకుల పాఠశాల విద్యార్థులను కలుసుకుని సమస్యను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సమస్యలను త్వరగా పరిష్కరించి నాణ్యమైన విద్యను అందించాలని ఎమ్మెల్యే అధికారులకు విజ్ఞప్తి చేశారు.

**పీటీసీ - జోగులాంబా గద్వాల**

--------------------

**OBC**

రాజకీయ స్వప్రయోజనాల కోసం AIMIM ను సంతృప్తి పరచడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు 10 శాతం మళ్లించడం ద్వారా 42 శాతం BC రిజర్వేషన్లను తారుమారు చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందులో ఈరోజు మీడియాతో ఆయన మాట్లాడుతూ, ఇందుకు బీసీ సంఘాల నుండి, కాంగ్రెస్ పార్టీలోని బీసీ నాయకుల నుండి కూడా విస్తృత వ్యతిరేకత ఎదురవుతోందని రాంచందర్ రావు ఆరోపించారు. GHMC పరిధిలోని 50 డివిజన్లు ప్రస్తుతం BC రిజర్వేషన్ కింద ఉన్నాయని, అయితే వీటిలో 35 డివిజన్లు గతంలో మజ్లిస్ అభ్యర్థికి కేటాయించారని, దీనివల్ల వాస్తవ BC ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గిందని ఆయన ఎత్తి చూపారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కేటాయించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**PTC- BKGM**

------------------

**ప్రపంచ మానవ అక్రమ రవాణా**

మానవ అక్రమ రవాణా నిరోధించేందుకు వివిధ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నామని వనపర్తి జిల్లా పోలీస్ సూపరిటెండెంట్ రావుల గిరిధర్ చెప్పారు. ఈరోజు వనపర్తి జిల్లాలో అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్పీ ఆధ్వర్యంలో పక్షోత్సవాలను ఈ నెల 15 నుండి ఈ రోజు వరకు నిర్వహించారు. సుమారు 75 మంది బాల కార్మికులను రక్షించి,పాఠశాలలలో చేర్పించామని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వివరించారు.

**-------- బైట్ గిరిధర్ ----------**

**పీటీసీ - వనపర్తి**

-------------------

**ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని, రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన సనుగుల నరేందర్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద తమకు ఉచిత రేషన్ బియ్యం అందుతున్నాయని తెలిపారు.

**--------- బైట్ నరేందర్ ------**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

-----------------------

**OBC:** BJP Telangana State President Ramchander Rao today accused the Congress government of manipulating the 42 per cent BC reservation by diverting 10 per cent to Muslims to appease AIMIM for political gains. Speaking to the media in Illandu in Bhadradri Kothagudem district, Ramchander Rao said move is facing widespread opposition from BC associations and even BC leaders within Congress party itself. He pointed out that 50 divisions under GHMC are currently under BC reservation, yet 35 of these were reportedly allotted to Majlis candidates in the past, drastically reducing actual BC representation. He recalled that during tenure of former Chief Minister late Y S Rajasekhar Reddy, 4 per cent reservation was allocated to Muslims. Later Ramchander Rao speaking at a meeting organised by Kothagudem Bar Association strongly pitched for implementation of Advocate Protection Act in State, citing a rise in attacks on legal professionals. PTC/BKGM

**SEETHAKKA:** Panchayat Raj Minister Dr. Danasari Anasuya Seethakka today ordered that all Field Assistants be paid equal salaries without any discrimination and promised to extend both group insurance and health insurance benefits to them. In a significant move, the Minister cancelled Circular 4779, which had led to the dismissal of several field assistants in the past. She directed officials to explore viable options for reinstating those dismissed under the circular. The Minister also announced that a report would be submitted to the government recommending a salary hike and a fixed time scale for the field assistants. Additionally, she promised allowances to support transfers among the workforce, an official statement said. Field Assistants met Minister and raise long-pending issues unresolved for nearly a decade. After hearing their grievances assured to address their concerns, statement added. PN 12

**WEATHER:** Light to moderate rain or thundershowers are likely to occur at isolated places over Telangana during the next 48 hours. The Meteorological Centre said today in its daily weather report that strong surface winds with speeds are likely to prevail at isolated places in all districts of Telangana during the next five days. The southwest monsoon has been weak over the State. Rain occurred at few places over Telangana during the last 24 hours, the report added. PN 6

-



**PONNAM:** State BC Welfare Minister Ponnam Prabhakar accussed BJP state president N Ramachandra Rao of spreading false propaganda regarding the supply of fertilisers to the State. In a statement today, the Minister said the BJP leader was commenting without any understanding of how fertilisers are supplied and who is responsible for it. He pointed out that their distribution fell entirely under the purview of the Union Government, which allocates supplies based on the requirements of each State. Prabhakar blamed the shortage of fertilisers on the central government's failure to provide adequate quantities. He rejected Ramachandra Rao's claim that 12.02 lakh metric tonnes of urea had been supplied to Telangana so far and clarified only 9.80 lakh metric tonnes had reached the State. PN 10

**BETTING:** Popular Actor Prakash Raj today appeared before the ED officials for questioning in a money laundering case linked to illegal online betting and gambling by certain platforms. The actor, mainly popular in Telugu, Kannada and other South Indian films, appeared before officials of probe agency at its zonal office at Basheerbagh in Hyderabad. Besides Raj, the ED had also summoned actors Rana Daggubati, Vijay Deverakonda and Lakshmi Manchu for questioning in the case. DESK 6

**SHEEP –ED:** The Enforcement Directorate today conducted searches at multiple locations in Hyderabad as part of a money laundering investigation into a sheep rearing and distribution "scam" worth crores of rupees that allegedly took place during the previous BRS regime, official sources said. At least eight locations in the city related to the beneficiaries and alleged middlemen involved in the scam apart from that of G Kalyan, OSD to former BRS minister Talasani Srinivasa Yadav, are being searched under the Prevention of Money Laundering Act (PMLA), they said. DESK 8

**LS-FM STATIONS**: Union Government has said that at present 585 Akashvani FM stations and 388 Private FM radio stations are operational in the country. Minister of State for Information and Broadcasting Dr L Murugan said this in a written reply to a question in Lok Sabha today. He said, last year in August, the government had approved the e-auction of 730 Private FM channels in 234 new uncovered cities including three channels in Jammu and Kashmir. NSD 6



**PM KISAN**: The 20th installment of the Pradhan Mantri Kisan Samman Nidhi (PM-Kisan) scheme will be released on 2nd of August. A high-level meeting was held today in New Delhi on the programme under the chairmanship of Agriculture and Farmers' Welfare Minister, Shivraj Singh Chouhan. The meeting reviewed the preparations for the event and to ensure that benefit reaches the maximum number of farmers. The event will be led by Prime Minister Narendra Modi in Varanasi in Uttar Pradesh. In the meeting, Chouhan instructed officials to connect farmers at National, State, district and village levels with the programme and called for organising the event as a nationwide campaign. NSD 9

**HARISH RAO:** Former Minister and senior BRS leader T Harish Rao criticised Congress government for turning a blind eye to the serious issues plaguing Gurukul schools in the State. He said it was shameful that children, who should be

in classrooms, were protesting for food, water, and dignity and highlighted the padayatra by students of Gurukul school at Alampur in Jogulamba Gadwal district. He criticised Chief Minister Revanth Reddy for focusing on politics for electoral gain, while neglecting education sector crucial for future generations. MIDDAY7

**ID PARADE:** Chief Minister will participate in Independence Day celebrations being held at the historic Golconda Fort. Chief Minister Revanth Reddy will begin the day by paying tributes at the Veerula Sainik Smarak (Martyrs' Memorial). A a Coordination meeting held today Chief Secretary Ramakrishna Rao directed all departments to work in close coordination and ensure that the event is conducted in a well-organized and grand manner befitting the occasion. Police Department has been instructed to make necessary arrangements. Cultural Department was directed to organize cultural programmes showcasing the rich heritage and patriotism of the State, to be held as part of the official celebrations at Golconda Fort. PN 9

**SUICIDE:** A 19-year-old medical student of Rajiv Gandhi Institute of Medical Sciences (RIMS) in Adilabad allegedly committed suicide by hanging from ceiling fan at his hostel room today. According to police, the student was identified as Sahil, a native of Jaipur, Rajasthan. Sahil reportedly locked his room and took the extreme step shortly after his roommates went out. Police have registered a case and launched an investigation into the incident. DESK 6



**JEEVAN:** Former Minister and senior Congress leader T Jeevan Reddy today said the ongoing national debate on rights and welfare of Backward Classes (BCs) is the result of Senior Congress leader and Lok Sabha Leader of Opposition Rahul Gandhi's unwavering push for a caste census. Speaking to the media at Gandhi Bhavan, Jeevan Reddy credited Rahul Gandhi for ensuring the successful implementation of the caste census in Telangana and reiterated the Congress

party's commitment to 42 per cent reservation for BCs and other weaker sections. PN

**HEADLINES**

1. The 20th installment of the Pradhan Mantri Kisan Samman Nidhi (PM-Kisan) scheme to be released on 2nd of August.
2. State BC Welfare Minister Ponnam Prabhakar criticised BJP State president Ramachandra Rao for spreading false propaganda on supply of fertilisers to the State.
3. Panchayat Raj Field Assistants to be paid equal salaries and to get both group insurance and health insurance benefits.
4. BJP Telangana State President Ramchander Rao accuses Congress government of manipulating 42 per cent BC reservation by diverting 10 per cent to Muslims to appease AIMIM for political gains.

**ORDER**

PM KISAN – PONNAM – SEETHAKKA – SHEEP ED – LS FM STATIONS -

**BREAK**

ID PARADE – HARISH RAO — OBC –SUCIDIE - WEATHER – BETTING - JEEVAN - OTHER ITEMS IF ANY…